

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 19 జూలై 2023 పేజీలు : 04


# ఉమెన్‌చాంది మృతి పట్ల మాజీ మంత్రి రఘువీరారెడ్డి సంతాపం





ఉమెన్ చాందిని కుటుంబానికి పరామర్శిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి, అంతిమ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**మడకశిర టౌన్, జులై 18 ప్రభాతవార్త**

కేరళ మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ ఛాంది మృతిపట్ల మాజీ మంత్రి రఘువీరారెడ్డి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా నాయకులు ఉమెన్ ఛాంది, ఆయన మరణం కేరళకు తీరని లోటన్నారు. ఒక గొప్ప నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సార్లు ముఖ్యమంత్రిగా, నాలుగుసార్లు మంత్రిగా, 12 సార్లు ఎమ్మెల్యేగా దాదాపు ఐదున్నర దశాబ్దాలపాటు ప్రజా జీవితంలో వివిధ హోదాలలో చాందీ పని చేశారన్నారు. ఆయన మరణం కేరళ ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భఘవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన మృతిపట్ల రఘువీరారెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన అంతిమక్రియలలో పాల్గొన్నారు.

# కూలీ పని చేస్తూ పిహెచ్‌డి పూర్తి చేయడం అరుదైన విషయం

- ఆమె పట్టుదలే ఆమెను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది
- అనంతపురం జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు



డాక్టరేట్ సాధించిన సాకే భారతిని అభినందిస్తున్న కాలవ శ్రీనివాసులు



సాకే భారతికి ఆర్థిక సాయం అందిస్తున్న కాలవ

**శింగనమల, జులై 18 ప్రభాతవార్త**

కూలీ పని చేస్తూ రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి పూర్తి చేయడం అరుదైన విషయమని సాకే భారతిని కాలవ శ్రీనివాసులు అభినందించారు. మంగళవారం మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి పూర్తి చేసి గవర్నర్ చేతులు మీదుగా డాక్టరేట్ పట్టా పొందిన సాకే భారతిని, వారి కుటుంబ సభ్యులను అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృషి, పట్టుదల ఉంటే పేదరికం కష్టాలు చదువుకు అడ్డుకాదని, మరోసారి సాకే భారతి నిరూపించిందని, ఆమె పట్టుదలే అమెను మరింత ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందని కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. నిరుపేదల కుటుంబాల్లో పుట్టి చదువుకు పేదరికం అడ్డుకాదని, సంపాదించే డబ్బుకన్నా చదువు మిన్న అని సాకే భారతి నిరూపించిందన్నారు. ఈసందర్భంగా ఆమె కుటుంబానికి ఆయన రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో కూడా సాకే భారతి కుటుంబానికి అండదండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, ఎంపిటిసి మూడ్ అంజినమ్మ, సి.వెంకటేష్, దాసరి గంగాధర్, మాజీఎంపిటిసి కుళ్లాయప్ప, బండి బాలరాజు, ఎం.ఆదినారాయణ, బండి పరుశురామ్, బెస్త నారాయణస్వామి, ప్రసాద్‌నాయక్, బండి నారాయణస్వామి, రంగస్వామి, బండు ప్రకాష్, దాసరి రామాంజినేయులు తలారి త్రిన్న, శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, దాసరి రాధ, దాసరి వెంకటరమణ, ఆది, విజయ్, మాసుల్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

జగనన్న తోడు పథకాన్ని

# అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

❖ చిరువ్యాపారులకు వడ్డీ లేని రుణాలు ❖ జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



చిరువ్యాపారులతో అమ్మకాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు



చిరువ్యాపారులకు చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, జూలై 18 ప్రభాతవార్త**

వీధి వ్యాపారాలకు జగనన్న తోడు పథకం ఎంతో భరోసాను కల్పిస్తున్నందున అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాకు సంబంధించి జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు అనంతపురం ఎంపి తలారి రంగయ్య, ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత, ఆర్టీసి జోనల్ చైర్‌పర్సన్ మంజుల, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, పలువురు లబ్దిదారులు, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండి జగనన్న తోడు ఏడవ విడత కార్య క్రమాన్ని ప్రారంభించారు. నిరుపేదలైన చిరువ్యాపారులు, హస్తకళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పన సున్నా వడ్డీతో రుణాన్ని కంప్యూటర్ ద్వారా బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని చిరు వ్యాపారులు, సాంప్రదాయ వృత్తుల వారికి జగనన్న తోడు పథకం భరోసా, విశ్వాసాన్ని కలిగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చిరు వ్యాపారులకు ఎల్లవేళలా అండగా వుంటుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని తెలిపారు. అధిక వడ్డీలు కట్టలేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పేద వారి జీవితాల్లో మార్పు తీసుకరావాలనే సంకల్పంతో వడ్డీలేని రుణ సదుపాయంతో ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జగనన్న తోడు 7వ విడత కింద 24,132 మంది లబ్దిదారులకు ఒకొక్కరికి 10 వేల రూపాయల చొప్పున 25,98,90,000 రూపాయల బాంకు రుణాన్ని వారి ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గతంలో రుణం పొంది సకాలంలో చెల్లించిన 29,150 మందికి సున్నావడ్డీ కింద 63,06,000 రూపాయలను వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం లబ్దిదారులకు మంజూరైన రుణం, సున్నా వడ్డీ మొత్తానికి సంబంధించి 26,61,96,000 రూపాయల మెగా చెక్కును విడుదల చేశారు.

# జగనన్న తోడు రుణాలు సద్వినియోగం చేసుకోండి

❖ సకాలంలో చెల్లించిన వారికి రూ.43.20లక్షల వడ్డీ రీఎంబర్స్‌మెంట్ జమ ❖ జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షిస్తున్న దృశ్యం



లబ్ధిదారులకు మెగా చెక్‌ను అందిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

**శ్రీసత్యసాయిజిల్లా,జులై 18, ప్రభాతవార్త ప్రతినిధి:**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చిరువ్యాపారులు, సాంప్రదాయ వృత్తిదారులకు అందిస్తున్న జగనన్న తోడు రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కోరారు. మంగళవారం జగనన్నతోడు 7వ విడతలో పంపిణీలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగోన్మహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి బటన్‌నొక్కి లబ్ధిదారుల ఖాలాల్లోకి వడ్డీ జమచేసే పథకాన్ని పుట్టపర్తి కలెక్టరేట్ నందు ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ నళిని, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఎల్‌డిఎం రమణకుమార్, చిరువ్యాపారులు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన 19,546 లబ్ధిదారులకు రూ.21.05 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో పట్టణ ప్రాంతాల యందు 5,997 మందికి, 6.45 కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని 13,549 మందికి రూ.14.59 కోట్లు మంజూరుచేయడం జరిగిందన్నారు. అలాగే గతంలో రుణాలు పొంది సకాలంలో చెల్లించిన 19.487 మంది లబ్ధిదారులకు రూ.43.20 లక్షల వడ్డీ రీ ఎంబర్స్‌మెంట్‌ను జమచేయడం జరిగిందని, వీరిలో పట్టణ ప్రాంతాల్లోని 6,687మందికి 14.82 లక్షలు, 12,800 మందికి 28.38 లక్షలు వడ్డీ రీ ఎంబర్స్‌మెంట్ క్రింద జమచేయడం జరిగిందన్నారు. దేశంలోనే అత్యధికంగా వడ్డీ లేని రుణాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తోందని, సాంప్రదాయ కళాకారులతో సహా చిన్నవ్యాపారులు, వీధి వ్యాపారుల ఆదాయాలను స్థిరీకరించడం ద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా వారి ఆదాయాలను మెరుగుపరిచేందుకు రూ.10వేలను సున్నావడ్డీతో చెల్లిస్తున్నారన్నారు. ఈ రుణాలు పొందిన లబ్ధిదారులు సకాలంలో చెల్లించాలని, అలాగే ఇంకా ఎవరైనా అర్హులై ఉంటే వారు కూడా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వారికి కూడా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలియజేశారు. అనంరతం లబ్ధిదారులకు అందుకు సంబంధించిన మెగా చెక్‌ను అందజేశారు.

జగన్‌కు గుణపాఠం నేర్పుదాం..

# చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం

- వంకరాజుకాల్వ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నేత పెరుమాళ్ల



పెరుమాళ్ళ జీవానందరెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు



మహిళలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి



పెరుమాళ్ళ జీవానందరెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్థులు.

**పామిడి, జులై 18 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నీచ రాజకీయాలకు పాల్పడుతూ అరాచక పాలనను కొన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం నేర్పుతూనే చంద్రబాబునాయుడును ముఖ్య మంత్రిగా చేద్దామని గుంతకల్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్న చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి మంగళవారం రాత్రి మండల పరిదిలోని వంకరాజుకాల్వ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రజలకు వివరిస్తూ టిడిపిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. వంకరాజుకాల్వ పెన్నానది పరివాహక ప్రాంతం నుండి పెద్దఎత్తున్న తరులుతున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసినందుకు పెరుమాళ్ళ జీవానందరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్థులు ఆయనకు ఘనస్వాగతం పలుకుతూ పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లాడుతూ నియంతలా వ్యవహరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అందకారంగా మారిందని ఫలితంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో రాబోవు ఎన్నికల్లో ప్రజలకు టిడిపి ఇస్తున్న హామీలను వివరించేందుకు చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిండిన వారికి ఆడబిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్యనభ్యశిస్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుంబానికి ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలియజేస్తూ యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ పేదలను సంపన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటింటికి మంచినీటి పథకం ద్వార ప్రతిఇంటికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అందజేయాలని నిర్ణయిస్తూ చంద్రబాబునాయుడు అన్నివర్గాల భవిష్యత్తుకు గ్యారెంటీని ఇస్తున్నారన్నారు. ఏడేళ్ళ క్రితం పిజేఆర్ ట్రస్టు ఆద్వర్యంలో మండలంలో లక్ష మొక్కల నాటడంలో బాగంగా వంకరాజుకాల్వ గ్రామంలో నాటిన మొక్కలు ఇప్పుడు చెట్లుగా మారటం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి శ్రేణులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలా..

- అభివృద్ధి సంక్షేమమే.. వైసీపీ విధానం
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



లబ్దిదారులకు సర్టిఫికెట్లను ఇస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జులై 18 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజలందరికీ మేలు చేయాలన్న సంకల్పంతో పని చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుండటం

మిగతా 4లో...

జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పరిష్కారంలో

# శ్రీసత్యసాయి జిల్లాకు ప్రథమ స్థానం

-అభినందించిన ప్రత్యేక అధికారి కె.వి.ఎన్.చక్రధర్ బాబు




సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి కె.వి.ఎన్.చక్రధర్ బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 18, ప్రభాతవార్త ప్రతినిధి:**

జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాలను శ్రీసత్యసాయి జిల్లా నందు చాలా చక్కగా అమలు చేస్తున్నారని, రాష్ట్ర స్థాయిలో కూడా జిల్లా పనితీరు ప్రథమ స్థానంలో ఉండడం హార్షణీయమని జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఎపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు ప్రశంసించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష అమలుపై జిల్లా కలెక్టర్‌తోపాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్యలతో కలసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 4లో...

## జగనన్న సురక్షతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన-ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

బ్రహ్మాన సముద్రం జూలై 18 ప్రభాతవార్త, : జగనన్న సురక్షతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన జరుగుతుందని ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని పిల్లలపల్లి గ్రామంలో జగన్‌అన్న సురక్ష కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రజలకు మరిత సులువుగా ప్రభుత్వ సేవలు ఉచితంగా అందించాలన్న ఉద్దేశంతో మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన కార్యక్రమంలో ప్రజలకు 11రకాల సేవలు ఉచితంగా అందించే కార్యక్రమంకు శ్రీకారం చుట్టా రని ప్రజలు ఈసదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో వాలెంటీ ర్లు తమతమ పరిధిలోని ఇళ్ళను సందర్శించి వారికి అవసరమైన సేవలు అందించడంలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని అన్నారు.అనంతరం తహశీల్దార్ బాలకిషన్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు క్యాస్ట్,ఇన్కం,డెత్ సర్టిఫికేట్ వంటి మరిన్ని సేవలు అందిస్తున్న కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం కన్వీనర్ బసవరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అవసరమేన సేవలు అందించడంలో చిత్తశుద్దితో పనిచేస్తుందని అన్నారు,గతంలో ప్రభుత్వ సేవలు పొందాలంటే మండలానికి పలుసార్లు తిరిగినా పనులు జరిగేవికావని ప్రజలకు అవసరమైన సేవలు గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు ఉన్న గ్రామంలోనే అన్నిసేవలు అందిస్తున్న ఘనత వైసీపి ప్రభుత్వంది అన్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థుల కు అందిస్తున్న భోజనంను తిని పరిశీలించి అక్కడ వంటవండటానికి అరుబయటే వండుతుండటంచూసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, శుబ్రతతో కూడిన వంటను విద్యార్థులకు అందించాలని వెంటనే కిచేన్ సెడ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం అంగన్‌వాడి సెంటర్‌ను పరిశీలించి పిల్లల హాజరు పరిశీలించి పిల్లలకు పౌస్టికాహారం పాలు,కోడిగుడ్లు అందించి పిల్లలపై ప్రత్యేకశ్రద్ద పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంఛాయితీ కార్యదర్శి కవిత,ఏఓ నందకిశోర్,వైస్ ఎంపిపి వెంకటేశ్‌నాయక్, సర్పంచ్ గోవిందప్ప,డీలర్ హనుమంతరెడ్డి,సచివాలయ సిబ్బంది,వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు


జగనన్న గోరుముద్దను పరిశీలిస్తున్న దృశ్యం

## జగనన్న సురక్ష కార్యక్రమం


సర్టిఫికెట్లను అందజేస్తున్న సర్పంచు, తదితరులు

శెట్టూరు, జులై 18 ప్రభాతవార్త : మండలపరిధిలోని అయ్యగార్లపల్లి గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచు భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో జడ్పిటిసి మంజునాథ్, మండల అభివృద్ధి అధికారి మైథిలీ, ఎంపిపి సోమనాథ్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ తీన్మార్ సర్పంచు పెరుగు తిమ్మరాజు, వైస్ ఎంపిపి ముత్యాలప్ప, కన్వీనర్ శివన్న, ఇఓఆర్డి రఘురాం, డిటి మహేశ్వరరెడ్డి, సచివాలయం సిబ్బంది, గృహ సారధులు, వాలెంటీర్లు నాయకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించి అర్హులైన వారికి ఉచిత సేవలు అందివ్వడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ.. మన జగనన్న మనకోసం రాష్ట్రం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి దగ్గరకు వచ్చే లాగా ప్రవేశపెట్టారని మళ్లీ మళ్లీ జగనన్నను, ఉషాశ్రీ చరణ్ గెలిపించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం


హరిజన అంజలి

శెట్టూరు, జులై 18 ప్రభాతవార్త : మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన హరిజన మారెప్ప తండ్రి గంగప్ప అను అతనికి ఇద్దరు కూతుర్లు సంతానమని అందులో పెద్ద కూతురు హరిజన అంజలి వయసు 16 సంవత్సరాలు పదో తరగతి వరకు చదువుకున్నదని ప్రస్తుతం ఇంటివద్దనే ఉంటున్నదనికానీ మంగళవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల నుంచి కనిపించడం లేదని ఈ విషయంపై శెట్టూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అందుకు శెట్టూరు ఎస్ఐ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## ఉచిత కంటివైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి-డాక్టర్ రాజేష్‌కుమార్

బ్రహ్మాముద్రం జూలై 18 ప్రభాతవార్త, : మండల కేంద్రంలోని ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్యం నిర్వహించనున్నట్టు డాక్టర్ రాజేష్‌కుమార్ తెలిపారు.బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రంకు మండలంలోని వయసుతో నిమిత్తం లేకుండా ప్రతిఒక్కరూ కంటివైద్యం చేయించుకోవచ్చని తెలిపారు.వైద్యంకు వచ్చేవారు తమ అదార్‌ను తీసుకొని రావాలని తెలిపారు.గ్రామస్థాయిలో ప్రజలకు అశావర్కర్‌లు తెలియజేసి వైద్యం అవసరమున్న వారిని బ్రహ్మాసముద్రంకు పంపాలని సూచించారు.

## జగనన్న సురక్ష


దృవీకరణ పత్రాలు అందజేస్తున్న మండల అధికారులు

బెలుగుప్ప, జూలై 18 ప్రభాతవార్త : మండల పరిధిలో ఎరగుడి, సీర్తి గ్రామాలలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయా సర్పంచులు నిర్వహించారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి సర్పంచు ప్రకాష్‌రెడ్డి, రామ్మోహన, ఉమాపతి అధ్య క్షత వహించారు. వచ్చిన ప్రజలందరికీ జగనన్న ప్రభుత్వం చేస్తున్న పథకాల గురించి తెలియజేస్తూ 11 ఉచిత సేవలకు సంబంధించిన దృవీకరణ పత్రాలను వారికి అందజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ సచివాలయ అధికారులకు, వాలెంటీర్లకు తెలియజేయాలని, వారు వెంటనే పరిష్కరిస్తారని, ఎంపిడిఓ రామచంద్ర ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లారెడ్డి, తహశీల్దారు దాసరి ఓబులేసు, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

గుమ్మగట్ట,జూలై 18,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప కార్యక్రమం గుమ్మగట్ట మండలంలో నేడు (19-07-2023)బుధవారం ఉదయం 6 గంటలకు రంగసముద్రం గ్రామ పంచాయతీ పపిధిలో ఆర్.కొత్తపల్లి గ్రామంలో జరుగులను.ఈ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రాయచంద్రారెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొంటారు.కావున ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు,జడ్పిటిసిలు,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,కో ఆప్షన్ సభ్యులు,ప్రజా ప్రతినిదులు,అధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కోడిపల్లిలో జగనన్న సురక్ష


దృవీకరణపత్రాలను అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, జూలై 18 ప్రభాతవార్త : మండలంలోని కోడిపల్లిలో సర్పంచు మంజునాథ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఇన్ని మంచి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను 2024లో మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మహిళలు, రైతులు, అవ్వ తాతలు, ప్రజలందరికీ వుందన్నారు. అనంతరం లబ్దిదారులకు సంబందించి సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బాబు, ఎంపిడిఓ నరసింహనాయుడు, ఏఒ శ్రీలత, పులమతి సర్పంచు అశ్వత్థనారాయణ, ఎంపిటిసి జెకె ప్రభాకర్, సింగిల్‌విండో రమేష్‌రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు నాగేపల్లి శంకర్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, విభూతిరెడ్డి, పాపన్న, నరసింహమూర్తి, తిప్పన్న, కోడిపల్లి మాజీ ఎంపిటిసి గంగాధర్, స్కూల్ చైర్మన్ అశ్వర్థ, రుద్రప్ప, నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, సచివాలయం సిబ్బంది, పంచాయతీ వాలంటీర్లు, గృహసారథులు, మహిళలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆశా కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి - సిఐటియు


మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

చిలమత్తూరు, జూలై 18 ప్రభాతవార్త : ఆశా కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునివ్వగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు జిల్లా వ్యాప్తంగా వున్న ఆశాలను ఎక్కడికక్కడే నిర్బంధించి అరెస్టలు చేసి బస్సుల్లో నుండి దించి పోలీసు స్టేషన్లకు తరలించారు. ఇలాంటి అక్రమ అరెస్టలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చిత్తశుద్ది వుంటే ఆశాల న్యాయమైనటువంటి పనిభారాన్ని తగ్గించాలని, సంబంధంలేని పనులు చేయించరాదన్నారు. ఆశా వర్కర్లకు ఆన్‌లైన్ వర్క్ భారాన్ని తగ్గించాలని, ఆన్‌లైన్ లేదా రికార్డులు ఒక పని ఒక్కసారి మాత్రమే చేసేలా చూడాలని, అధికరుల బెదిరింపులు, వేధింపులు ఆపాలని, నాణ్యమైన సెల్‌ఫోన్స్, 4జి సిమ్స్ ఇవ్వాలని, శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్‌లు వెంటనే అమలు చేయాలని, సచివాలయాలు, సబ్ సెంటర్స్ ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చోబెట్టడం ఆపాలన్నారు. రిజిస్టర్‌లో ప్రతి రోజు సంతకాలు చేయించడం వెంటనే ఆపాలన్నారు. టిఎ, డిఎలు ఇవ్వాలన్నారు. 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, సిఐటియు మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, కోశాధికారి రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు రంగారావు భూ కమిటీ సిపారసులు అమలు చేయాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జూలై 18 ప్రభాతవార్త : కోనేరురంగారావు భూ కమిటీ సిఫారసులు అమలు చేయాలని పోరాడే సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సదస్సులో ప్రధానంగా ఉపాధి కూలీల సమస్యలు, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు సిఫార్సు అమలుకై ఈ రోజు షాది మహల్‌లో ఆంజినేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నేటి పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. నియోజకవర్గంలోని కుందుర్పి, శెట్టురు, కంబదూరు, కళ్యాణదుర్గం బ్రహ్మసముద్రం మండలాల నుంచి వ్యవసాయ కూలీలు హాజరు కావడం జరిగింది. ఈ సదస్సులో నాయకులు మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్‌లను అడ్డం పెట్టుకుని పని చేయకుండా ఉపాధి హామీ డబ్బులను కాజేస్తున్నారన్నారు. ఉపాధిహామీ పనులను పరిశీలించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగమణి, గిరిజన సమాఖ్యనాయకులు నాగరాజునాయక్, మండల కార్యదర్శి జయరాములు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిమ్మరాజు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రస్తా సమస్యను పరిష్కరించిన రెవెన్యూ అధికారులు

### - ఎస్సీ,ఎస్టీ జేఏసీ చేసిన ఉద్యమ పోరాటంతో దిగొచ్చిన రెవెన్యూ శాఖ


కళాశాలకు వెళ్లెందుకు రస్తా కల్పిస్తున్న దృశ్యం

కంబదూరు, జూలై 18, ప్రభాతవార్త: కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, జోగి కాలనీ రస్తా వివాదాన్ని ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు పరిష్కరించారు. కొంద ప్రాంతంలో నివాసం ఉంటున్న జోగి కాలనీ వాసులు గతంలో రస్తా లేక వారు పడుతున్న కష్టాలను గుర్తించిన ఎస్సీ,ఎస్టీ జేఏసీ వారికి అండగా నిలిచి రస్తా కల్పించాలని మండల అధ్యక్షుడు దాబా రమేష్ కమిటీ ఆధ్వర్యంలో అనేక నిరసనలు,ధర్నలు,రాస్తారోకోలు నిర్వహించారు.ఉద్యమ కారుల పోరాటానికి దిగొచ్చిన రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరించి విద్యార్థులు కళాశాలకు వెళ్లెందుకు రస్తా కల్పించామని తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ నాయజ్ అహ్మద్,ఆర్ ఐ కారణ్ కుమార్,విఆర్వో అజిత్ మంగళవారం రస్తాను పరిశీలించి అడ్డంగా ఉన్న కాళ్లను తొలగించడంతో పాటు ప్రజలు వెళ్లెందుకు అనుమతి కల్పించారు.రెవెన్యూ అధికారులకు ఎస్సీ,ఎస్టీ,జేఏసీ సంఘాలు ధన్యవాదాలు తెలిపారు.

## మల్లేశ్వర స్వామి ఆలయ అర్చకులకు జీతాలు చెల్లించిన దేవాదయ శాఖ


ఆలయ అర్చకుడు

కంబదూరు,జూలై 18,ప్రభాతవార్త: మల్లేశ్వర స్వామి ఆలయ అర్చకులకు జీతాలు చెల్లించలేదని నిన్నటి రోజున ఆలయం తలుపులు మూసి వేసి నిరసన తెలిపారు.సోషియల్ మీడియాలో ఈ వార్త హల్ చల్ కావడంతో స్పందించిన దేవాదయ శాఖ డిప్యూటి కమిషనర్ అర్చకులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నారు. మంగళవారం మల్లేశ్వర స్వామి ఆలయ అర్చకులకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు 6 నెలల జీతాలను చెల్లించామని ఈఓ నాగేంద్ర ప్రసాద్ రావు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు వైస్ ఎంపీపీ భీమేష్,ఆలయ అర్చకులు ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధికి మారుపేరు కాపు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

డి.హిరేహాళ్ జూలై 18 ప్రభాతవార్త : రాయదుర్గం అభివృద్ధికి కేరాఫ్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రా రెడ్డి అన్న విషయం మాజీ మంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలుసుకోవాలని వైకాపా నాయకులు కాదలూరు సర్పంచి సలహాదారులు హనుమంతరెడి, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్ విమర్శించారు. మంగళవారం కల్యం గ్రామంలోని ఎంపీటీసీ అనిత స్వగృహంలో విలేకరుల సమావేశంలో వారు పలు అంశాలపై కాలవకు వ్యతిరేకంగా మాట్లాడారు. కాదలూరు సర్పంచి సలహాదారులు మాట్లాడుతూ కాలవ సెల్ఫీలతో గొప్పలు చెప్పుకుం టూ విమర్శలు గుప్పించడం మాని తాము చేసిన అభివృద్ధిని గ్రహించాలని పేర్కొన్నారు. అంతేకాదు మాప్రభుత్వంలో తమ నాయకుడు చేసిన అభవృద్ధి పనులు సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్ సెంటర్లకు కొట్లాది రూపాయలు వెచ్చించి ప్రజలకు ఉపయోగపడే పక్కా భవనాలు నిర్మించాం, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, అనేక గ్రామాలకు తారు రోడ్లు నిర్మించాం అవి మీకు కనపడవా అని ఆయన ప్రశ్నించారు. బళ్ళారి రహదారి మా నాయకుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య రాయదుర్గం పర్యటన సందర్భంగా ఈ రహదారిని మంజూరు చేయించారని అప్పటి మరో ముఖ్యమంత్రి కిరణ్‌కుమారెడ్డి నిధులు మంజూరు చేశారని మీ ప్రభుత్వంలో మీరు ఎమ్మెల్యేగా పనులు చేయించారన్నారు. అంత మాత్రాన అంతా నేనే చేశానని మానాయకుడిని కించపరిస్తే తాము సహించేది లేదని ఇప్పటికైనా ఈ సెల్ఫీ విమర్శలు మాని తమ ప్రభుత్వం, తమ నాయకుడు చేస్తున్న అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్ మాట్లాడుతూ మాజీ మంత్రి కాలవ సెల్ఫీ మోజులో మంత్రిగా పని చేశానన్న ఇంకిత జ్ఞానం లేకుండా ఏదిపడితే అది మాట్లాడం తమ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని విమర్శించడం పనిగా పెట్టుకున్నారని ఇది మీకు తగదని ద్వజమెత్తారు. మీరు వ్యహరిస్తున్న తీరునుచూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఎవరి చాతనైన అభివృద్ధి చేయడం ఆ ప్రభుత్వం, ఆ నాయకుల విధి అన్నవిషయం మీరు మరిచినా నేను వేయించిన రోడ్లపై తిరుగుతున్నావని మా ఎమ్మెల్యేను కించపరిస్తే మేముకూడా మాసత్తా ఏంటో చూపించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అలా అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో వేయించిన రోడ్లపై నీవు తిరుగడం లేదా నీ ఇంట్లో సొమ్ముతో రోడ్లు వేయించావ నీవు వేయించన రోడ్లు ప్రజలు సొమ్ముతో నిర్మించినవే కదా ఇలాంటి మాటలు మాట్లాడటానికి నీకు సిగ్గులేదా అని విమర్శించారు. ఇందులో సర్పంచిలు శ్రీనివాసురెడ్డి, మల్లికార్జున, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, కల్యం సర్పంచి, ఎంపిటీసీ సలహాదారులు నాగరాజు, సురేష్, విద్యాకమిటి ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, వైకాపా నాయకులు పాటిల్ సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని తరగతి గదులను సీజ్‌చేసిన విద్యాశాఖ అధికారులు


నారాయణ పాఠశాలలో తరగతి గదులను సీజ్‌చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు,జులై 18, ప్రభాతవార్త : మండల కేంద్రంలోనినారాయణ ఈ టెక్నో స్కూల్‌నందు ప్రభుత్వ అనుమతులు లేకుండా 8,9,10 తరగతులు నిర్వహిస్తుండడంతో జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఆదేశాల మేరకు పెనుకొండ డిప్యూటీ డిఇఓ సి.రంగస్వామి, మండల విద్యాశాఖ అధికారిజయచంద్రులు మంగళవారం నారాయణ ఈ టెక్నో స్కూల్‌ను సందర్శించి 8,9 తరగతులు నిర్వహిస్తుండడం గమని సీజ్ చేశారు. యాజమాన్యానికి పలు మార్లు హెచ్చరించినప్పటికీ క్లాసులు నిర్వహిస్తుండడం పట్ల అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 1 నుండి 7వ తరగతి వరకు అనుమతులు ఉన్న తరగతులకు ప్రభుత్వ నిబంధనల మేరకే ఫీజులు వసూలు చేయాలని, పాఠ్యపుస్తకాలకు సంబంధించిన ఇండెంట్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేసి మండల విద్యాశాఖ అధికారికి తెలియజేయడంతో పాటు తరగతుల వారీగా ఫీజుల యొక్క వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పేద విద్యార్థులకు 25% సీట్లు ఉచితంగా ఇవ్వాలని, అలాగే జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని, బస్సుల యొక్క నిర్వహణలో మంచి కండీషన్‌తో పాటు ఎటువంటి చెడు వ్యసనాలులేని డ్రైవింగ్‌లైసెన్స్ కలిగినవ్యక్తులను డ్రైవర్లుగా నియమించాలన్నారు. బస్సుల కొరత వల్ల పిల్లలకు పాఠశాలకు ఆలస్యమౌతున్నట్లు తల్లిదండ్రుల ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## రీ సర్వేను వేగవంతం చేయాలి

### -రీ సర్వే రాష్ట్ర ప్రత్యేక అధికారి చక్రిధర్‌బాబు


రీ సర్వేను పరిశీలిస్తున్న రీ సర్వే రాష్ట్ర ప్రత్యేక అధికారి చక్రిధర్‌బాబు

చిలమత్తూరు, జూలై 18 ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలోని చిలమత్తూరు సచివాలయం-2 పరిధిలోని రీ సర్వే పనులను మంగళవారం రీ సర్వే ప్రత్యేక అధికారి చక్రిధర్‌బాబు (ఐఎఎస్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. రీ సర్వే చేస్తున్న తీరును వివరించడమని సర్వేయర్ సురేష్, నరేష్, విఆర్ఒ ప్రవీణ్‌లను అడిగారు. మండల వ్యాప్తంగా ఎన్ని రెవెన్యూ పొలాల్లో రీ సర్వే జరుగుతుందని అడిగారు. ఈ మేరకు జెసి లాగిన్ స్థాయికి మర్రిమాకులపల్లి, కంబాలదిన్నె, తహశీల్దార్ లాగిన్‌లో సుబ్బరావుపేట, యగ్నిశెట్టిపల్లి, రీ సర్వే డిటి లాగిన్‌లో ఎర్రశింగేపల్లి వున్నాయని తెలిపారు. ప్రత్యేక అధికారి జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు మాట్లాడుతూ ఏ రోజుకు ఆ రోజు ఎల్‌పిఎం చేసుకోవాలని సూచించారు. రీ సర్వే ఏ పొలంలో నిర్వహిస్తామో ఆ పొలాలకు సంబంధించిన రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. అసైండ్ భూములకు సంబంధించి అగ్రిమెంట్‌ల మీద అమ్మకాలు జరిగినవి వున్నాయా వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారని అన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్‌లో ప్రారంభం అయ్యాయయా అని సచివాలయాల్లో జరుగుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఖచ్చితమైన పొలం గట్టులను గుర్తించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ చేతన్, సబ్ కలెక్టర్ కార్తీక్, చిలమత్తూరు తహశీల్దార్ నాగరాజు, రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ యూనస్, ఐఎఎస్ శాంతరాజ్, జిల్లా ఎఐఎస్ చిట్టిబాబు, చిలమత్తూరు సర్వేయర్ సురేష్, నరేష్, విఆర్ఒ ప్రవీణ్, జ్యోతి, పాల్గొన్నారు.

## మిట్టమీదపల్లిలో జగనన్న సురక్ష


ప్రజలకు ధృవపత్రాలను అందచేస్తున్న దీపికావేణు

హిందూపురం టౌన్, జూలై 18 ప్రభాతవార్త హిందూపురం రూరల్ మిట్టమీదపల్లి గ్రామంలో మంగళవారం హిందూపురం వైకాపా ఇన్‌చార్జ్ దీపికావేణు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు దీపికావేణు దృవపత్రాలను అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారమవుతాయని ప్రజలకు ఎలాంటి ప్రభుత్వ సేవలైనా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే అందించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కిరికెర సర్పంచు భాగ్యమ్మ, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సిఎం మృతిపై నివాళి


ఉమెన్‌చాంది చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బాలాజీమనోహర్

హిందూపురం, జూలై 18 ప్రభాతవార్త : కేరళ మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాంది మృతిపై హిందూపురం కాంగ్రెస్ నాయకులు బాలాజీమనోహర్, తదితరులు మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలాజీ మనోహర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉమెన్‌చాంది పార్టీకి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. 12 మార్లు ఓటమి లేకుండా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఉమెన్‌చాంది మృతి పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టోపై ప్రచారం


మేనిఫెస్టో పత్రాలను అందచేస్తున్న టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, జూలై 18 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోపై ఈ పార్టీ నాయకులు మంగళవారం ముద్దిరెడ్డి పల్లిలో విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ టిడిపి విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రజలకు భరోసా లభించనుందన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ప్రాముఖ్యతగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మీడియో కో ఆర్డినేటర్ చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## వార్తల కోసం వెళితే విలేకరులపై ప్రిన్సిపాల్ చిందులు

### - పాఠశాల లోపలికి వస్తే కేసులు పెడతా

### - గురుకుల పాఠశాలలో అధ్వాన్నంగా మరుగుదొడ్లు


విలేకరులపై చిందులు తొక్కుతున్న ప్రిన్సిపాల్

లేపాక్షి, జూలై 18 ప్రభాతవార్త : మండల కేంద్రమైన మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో వార్తల కోసం వెళితే విలేకరులపై ప్రిన్సిపల్ చిందులు తొక్కారు. మంగళవారం మధ్యాహ్నం విలేకరులు గురుకుల పాఠశాలలో మరుగుదొడ్ల అధ్వాన్నంగా వున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులతో విమర్శలు రావడంతో విలేకరులు పాఠశాలలో మరుగుదొడ్ల ఫోటోల కోసం వెళితే గేటు బయటే వుండాలని విలేకరులు, మీడియా లోపలికి రావాలంటే ప్రిన్సిపాల్ అనుమతి తప్పనిసరిగా వుండాలని అనుమతి వుంటేనే లోపలికి అనుమతించేదని సెక్యూరిటీ తెలపడం ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా అనుమతి కోరగా నేను వుంటేనే లోనికి అనుమతి వుంటుందని నేను లేనప్పుడు పాఠశాలలోకి వెళితే కేసులు పెడతానని హెచ్చరించారు. మరికొద్ది సేపటికి నేను వస్తానని తెలపడంతో దాదాపు నాలుగు గంటల పాటు గేటు ముందే విలేకరులు వేచి వున్నారు. ఆ సమయంలో కొంత మంది బయట వ్యక్తులు ఇష్టారాజ్యంగా లోనికి వెళుతుంటే పట్టించుకున్న వారు లేరు. అయితే ఈ పాఠశాలలో తెల్ల చొక్కాలకు స్వాగతం, ప్రశ్నించే మీడియాపై ఆంక్షలు విధించడం ఎంత వరకు సమంజసమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరుగుదొడ్ల శుభ్రతకు సర్వశిక్ష అభియాన్ ద్వారా ముగ్గురు గౌరవ వేతనాలు తీసుకుంటుండగా గురుకుల పాఠశాలనుండి ఇద్దరువేతనాలు తీసుకుంటున్నారు. ఐదు మంది పని చేయాల్సిన చోట ఒకరిద్దరితోనే పని చేయించుకుంటూ మిగిలిన జీతాలు ఎవరికి అందుతున్నాయన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ పాఠశాలలో మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులు స్కూల్ ఆవరణలోనే మూత్రవిసర్జన చేస్తున్నారు. అక్కడే వున్న పాత్రికేయులు ఆ ఫోటోలను చిత్రీకరించారు. దీనిపై ప్రిన్సిపాల్‌కు సెక్యూరిటీ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో హుటావుటిన పాఠశాల వద్దకు చేరుకున్న ప్రిన్సిపాల్ ఒక్కసారిగా పాత్రికేయులపై చిందులు తొక్కుతూ మీకు ఉద్యోగాలు ఇవ్వలేదా, సీట్లు కేటాయించలేదా మీరు అడిగిన విధంగా నడుచుకోలేదా అంటూ ఆగ్రహించారు. మరుగుదొడ్ల ఫోటోలు తీయాల్సిన అవసరం ఏముందని పరిశుభ్రంగానే వున్నాయని మీకు తెలుసా నాకు తెలుసా అనే విధంగా నిప్పులు చెరగడంతో చేసేదేమిలేక విలేకరులు వెనుతిరిగారు.


పాఠశాల ఆవరణలో మూత్ర విసర్జన చేస్తున్న విద్యార్థులు

## రొద్దంలో పోలిమేర దేవర


గ్రామ పెద్దలను సన్మానిస్తున్న దృశ్యం

రొద్దం,జూలై 18,ప్రభాతవార్త: మండల పరిధిలో రొద్దం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పోలిమేర దేవర కార్యక్రమం చేశారు.సకాలంలో వర్షాలు రాకపోవడంతో చాలా సంవత్సరాల క్రితం నుండి ఆనవాయితీగా పోలిమేర దేవర కార్యక్రమాన్ని చేశారు.ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకా రైతుల పొలాల్లో దుక్కిలు చేసుకోని వరుణుడు కోసం ఎదురుచూస్తున్నారు పొలిమేర దేవర చేస్తే ఇప్పటికైనా వర్షాలు వచ్చి రైతులు విత్తనాలు వేసి పంటలు భాగాపండుతాయనే తద్వారా రైతులు సుభిక్షంగాఉంటారని నమ్మ కంతోనే మంగళవారం రొద్దంగ్రామనుండి గ్రామపెద్దలు,రైతులు ఊరేగిం పుగావెళ్లి రొద్దంకొట్టాలదగ్గర ఉండే అప్పిరెడ్డి కుంట వద్ద రెండు పొట్టేలులను బలి ఇచ్చి వచ్చిన వారందరికి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రొద్దంనరసింహులు,ఎంపీపీ చంద్రశేఖర్,మురళి,చంద్ర,పెద్ద జిక్కల్ రెడ్డి, నాగభూషణ, వీరప్ప, రామాంజి, ఆదిశేషు, కుమార్, ముత్యాలు, నారాయణప్ప, పాండురంగ, మల్లికార్జున గ్రామస్తులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

04ATP18_04ATP18.qxd 18-07-2023 PM 11:16 Page 1



# .ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్

**- విద్యార్థులను హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించిన ఉపాధ్యాయ సిబ్బంది - మా పిల్లలకు ఏమైనా జరిగితే బాధ్యులు ఎవరని తల్లిదండ్రుల ఆవేదన - విద్యార్థుల తల్లిదండ్రులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఆసుపత్రి వద్ద ఆందోళన - మధ్యాహ్నం భోజనం లోపంవల్లనే ఇలా అని తల్లిదండ్రుల ఆగ్రహం**


విద్యార్థులకు సూచనలు ఇస్తున్న వైద్యాధికారి వేణు


విద్యార్థినులను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న ఎంపిపి


ఆందోళన చేస్తున్న విద్యార్థినుల తల్లిదండ్రులు

శెట్టూరు, జులై 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని కనుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత 7వ తరగతి చదువు తున్న విద్యార్థులకు ఫుడ్ పాయి జన్ అవ్వడంతో 15 మంది విద్యార్థులకు ఒంటిపై దొద్దర్లు రావడం, కళ్లు తిరగడం, వాంతులు కావడం లాంటి తక్షణాలు కనిపించడం తోవిద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సుధ 108 సహాయంతో శెట్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఉన్న ఆరోగ్య సిబ్బంది డాక్టర్ భవాని విద్యార్థులకు ప్రథమ చికిత్స చేశారు. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు అంతటితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద చేరుకుని ఆందోళన చేశారు. మా పిల్లలకు మధ్యాహ్న భోజనం సరిగా లేనందునే పిల్లలకు ఈ పరిస్థితి ఎదురైందని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మా పిల్లలను ఆసుపత్రికి తరలించడంలో అంతర్యమేమి అని సంబంధిత సిబ్బందిపై మండిపడ్డారు. విద్యార్థులు భయాందోళనకు గురవ్వటం వల్ల తల్లిదండ్రులు విలపించారు. దీనంతటికీ మ ఉఖ్య కారణం ఒక్క మధ్యాహ్న భోజనమే నాని ముందు వారిని తొలగించాలని పలు మార్లు మధ్యాహ్న భోజన నిర్వహకులను హెచ్చరించినా ఆనిర్వహకుల భోజనం వండటంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తల్లిదండ్రులు మండిపడ్డారు. ముగ్గురు నలుగురు విద్యార్థులకు మాత్రమే చిన్నపాటి లక్షణాలు ఉన్నాయని ఎవరికీ ఎటువంటి ప్రమాదం లేదని వైద్యాధికారి డాక్టర్ వేణు, కార్తికేయ తెలిపారు. విద్యార్థులకు అనుక్షణం పర్యవేక్షిస్తామని ఎలాంటి అపఘాతం జరగకుండా చర్యలు తీసుకుంటామని యంఈఓ శ్రీధర్ తెలిపారు. స్థానిక ఎంపిపి లక్ష్మీదేవి, సోమనాథ్‌రెడ్డి, ఆసుపత్రి దగ్గరకు చేరుకుని పరిస్థితిపై వైద్య అధికారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్య అధికారులను ఆదేశంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి గ్రామ ఇన్‌చార్జ్ హరినాథరెడ్డి, గ్రామ సర్పంచు ఎంపిటిసి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య, మాదిగ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష సామాన్య ప్రజలకు రక్ష...జెడ్పీ సిఈఓ


మాట్లాడుతున్న సిఈఓ భాస్కర్‌రెడ్డి


ధృవీకరణ పత్రం అందస్తున్న నాయకులు, అధికారులు

డి.హిరేహాళ్ జులై 18 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష సామాన్య ప్రజలకు సానుకూలంగా ఉందని జెడ్పీ సిఈఓ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలంలోని మురడి, ఎం.హనుమాపురం గ్రామ పంచాయతీల పరిధిలో ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ భాస్కర్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి వ్యక్తి గతంగా ఎంతో మేలు జరుగుతోందని లబ్ది దారులకు అవసరమైన ధృవీకరణ పత్రాల కోసం గ్రామీణ ప్రాంతాల నుండి మండల కేంద్రంకు వెళ్ళ కుండా అధికారులు ప్రజల వద్దకు వచ్చి అందించడం జరుగుతోందన్నారు. ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని దీని వల్ల తమ దైనందిన కార్యక్కమాలకు ఎలాంటి ఆటంకం జరుగదని ఆయన సూచించారు. అనంతరం వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి మాట్లాడుతూ నిరుపేదల ముంగిటకే పాలన అందించి ఎలాంటి ఖర్చు లేకుండ వారి సమస్యల పరిష్కారంకు మార్గం సుగమం చేయాలన్న తలంపుతోనే మన సి.ఎం. జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. సి.ఎం. ఆలోచనలకు అనుగుణంగా సామాన్య ప్రజలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు సురక్ష క్యాంపులకు హాజరై ఎంతో ఆశక్తిగా పాలనా పరమైన పలువిషయాలు తెలుసుకుంటు తమ సమస్యలను పరిష్కరిం చుకుంటున్నారని ఆయన చెప్పారు. ఏ గ్రామ పంచాయతీలో సుర క్ష క్యాంపులకు నిర్వహించినా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా శాఖల అధికారులతో తమ సమస్యలపై చర్చించడం లాంటి వాటితో కార్యక్రమంకు విసేష స్పందన లభిస్తోందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ ఈశ్వర్‌రెడ్డి, డి.టి. బసవకుమార్, మండల ప్రజా పరిషత్ పాలనాధికారి బలరాంరావు, సర్పంచిలు గంగప్ప, బి.కృష్ణ వేణి, శ్రీనివా సురెడ్డి, మల్లికా ర్జున, ఉపసర్పంచి ఆనంద్, మండల సచివాలయ కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజు నాయక్, పాఠశాల ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్ యాదవ్, వైకాపా నాయకులు శివరామరెడ్డి, పాటిల్ సందీప్‌రెడ్డి, బీమరెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలోని ప్రదాన సమస్యలను పరిష్కరిస్తాం - ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి


గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అమరాపురం,జూలై 18,ప్రభాతవార్త: మండల కేంద్రంమైన అమరాపురం నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఇందిరమ్మ కాలనీ యందు మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామితో పాటు వక్కలిక కార్పోరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని విచ్చే శారు.ఈ సందర్బంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.అమరాపురం ఇందిరమ్మ కాలనీ యందు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తుండగా మహిళలు ప్రధానంగా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురికి నీరు సీసీ రోడ్ల పైన ప్రవహిస్తున్నట్లు మండల కేంద్రంలో ఉన్న చికెన్ సెంటర్ల యజమానులు వ్యర్థ పదార్థాలను కాలనీకి వచ్చే కాలి బాట మరియు ప్రధాన రోడ్డు ప్రక్క వేయడంతో వచ్చే ప్రజలకు దుర్వసన వేదజల్లుతున్నట్లు దీనిని అరికట్టాలని ఆదే విధంగా సీసీ రోడ్డు ఏర్పాటు,శ్రీరామిరెడ్డి త్రాగునీటి వ్యవస్థ ఏర్పాటు వంకపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్బంగా తక్షణం చికెన్ సెంటర్ యజమానులకు ఈ ప్రాంతంలో వ్యర్థ పదార్థాలను వేయకుండా అరికట్టాలని ఈఓ భాస్కర్‌కు ఎమ్మెల్యే సూచించారు. ప్రతి కుటుంబానికి చేయుతనందించాలనే లక్ష్యంతో కృషి చూస్తున్నట్లు సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు ప్రత్యేక చోరవ తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక శ్రద్దతీకోవాలని కోరారు.రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరల ఆశార్వదించాని ఆయన కోరారు.ప్రజలకు అన్ని విధాల సేవ చేస్తున్న జగన్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం నందు వ్యవసాయ అధికారి మంజునాథ్,హౌసింగ్ ఏఈ గణేష్, ఈఓ భాస్కర్, వెలుగు ఎపిఎం తిప్పన్న, వెలుగు సీసీ సన్నప్ప, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి, రంజిత్‌కుమార్,మండల జెసిఎస్ కన్వీనర్ కెంకెర శ్రీనివాసరెడ్డి,యువ నాయకుడు రాజశేఖర్,టెక్నికల్ అసిస్టెంట్ కాచికుంట వెంకటేష్,సిఎసిఎస్ అధ్యక్షులు చిక్కన్న,ఎంపిటిసి నాగభూషన్,వైకాపా నాయకులు త్రిలోక్‌నాథ్,సిద్దప్ప, నారాయణ, జె.కె. మూర్తి, లాయర్ సురేష్, డైరెక్టర్లు చిక్కన్న,శివకుమార్,ఆగ్రహారం రాజు, గాదీరప్ప, సీనియర్ నాయకుడు పెలుబండ ప్రసాద్, కెంచప్ప, డిలర్లు, శివకుమార్, మంజు, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,తిప్పేస్వామి, ఉదుగూరు శివ, అంబరీష్ బాబు,సురేష్, శివరం మంజునాథ్,డిలర్ దిప్పేస్వామి ,గ్రామ కార్యదర్శి ఉషా,వెల్ఫేర్ అసిస్టెంట్ శివన్నలతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి


ఎమ్మెల్యే వైవిఆర్‌ను ఊరేగిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 18 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొజ్జేపల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవిఆర్‌తో పాటు నాయకులను ఎద్దుల బండిపై ఊరేగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మాటాడుతూ జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ఓర్వలేని చంద్రబాబు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు.

ప్రస్తుతం అవే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొనడం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. సమస్యలు ఏవైనా వుంటే వాలంటీర్ల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీల యాదవ్, సర్పంచు మహాలింగ, ఎంపిపి విశాలాక్షి, జెడ్ టిపిటిసి రాధికా యాదవ్, తహ శీల్దార్ మహబూబ్ బాష, ఎంపిడిఓ శ్రీనివాసులు, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ మల్లయ్య యాదవ్, బూత్ కన్వీనర్ రంగస్వామి, వార్డు ఇన్‌చార్జ్ దస్తగిరి, సంబంధిత అధికారులు, ఎంపిటి సిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదిత రులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి


ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జులై 18 ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శివాలయం కాలనీ, 19వ వార్డు సచివాలయ పరిధిలోని పలు కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిప్రవేశ పెట్టిన సం క్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయన్న ఉద్దేశ్యంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభిస్తోందని తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా వాలెంటీర్ ద్వారా అర్హులైన లబ్దిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నామ న్నారు. జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, అమలు పర్చిన సంక్షేమ పథకాలను చూసిచంద్ర బాబు నాయుడు ఓర్వలేక వారి అనుచరుల ద్వారా బుర దజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరో పించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్ని కల్లో మరోసారి బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, వైకాపా మాజీ సమన్వయ కర్త ఇస్మాయిల్, కమిషనర్ శ్రీహరిబాబు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పథకాలు

**- జగనన్న సురక్ష పేదలకు రక్ష - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి**


మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి


కార్యక్రమానికి హాజరైన లబ్దిదారులు


లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జులై 18 ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థతో ప్ర జల వద్దకే పథకాలు అంది స్తు న్నామని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూ రు సాంబశివారెడ్డి పేర్కొన్నా రు. మంగళవారం మండలకేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగన న్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులకు ఆయన ధృవీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు ఇంటి వద్దకే వచ్చి సచివాలయసిబ్బంది 11 రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా అంది స్తున్నారని జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు రక్ష అని ఆయన పేర్కొ న్నారు. గతంలో వివిధ ధృవీకరణ పత్రాల కోసం మండల కేంద్రాల చుట్టూ ప్రజలు తిరి గారని, అయితే నేడు అటు వంటి పరిస్థితి లేదని, గ్రామ సచి వాలయ పరిధిలో అన్ని ధృవీకరణపత్రాలు ఉచితంగా అందివ్వడం జరుగు తోందన్నారు. ఈ సందర్భంగా 350 ధృవీకరణ పత్రాలు లబ్దిదారులకు అందించారు. రానున్న కాలంలో ఎన్ని కలు వస్తున్నాయని, కొందరు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని, మరోసారి జగన న్నకు అండగా అందరం నిలబడదామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, సింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ భీమిరెడ్డి సునీత, రైతు విభాగం జిల్లా కార్యదర్శి ఎన్‌వి.నారాయణ, ఎంపిపి యోగేశ్వరి, గ్రామ సర్పంచు నాగమునెమ్మ, వైస్ ఎంపిపి విజయ, తహాశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఎంపిటిసి -2 ఉమా, పంచాయితీ కార్యదర్శి రామాంజి నేయులు, విఆర్ఓ లు ఎరితాత, కోఆప్షన్ మెంబర్ అలీ, జేసిఎస్ కన్వీనర్ వెంకటరమణ, చెన్నకేశవులు, రవినాయక్, వైకాపా నాయకులు మదురేపల్లి రవీంద్రనాథ్‌రెడ్డి, నూర్‌మహ్మద్, నాగవర్దన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశం కర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అభినందనీయం

**- నగర మేయర్ మహ్మద్‌వసీం**



సహాయం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త

ఆపదలో ఉన్న వారిని దాతలు ముందుకు వచ్చి ఆదుకోవడం చాలా అభినందనీయమని అనంతపురం నగర మేయర్ మహ్మద్ వసీం సలీం అన్నారు. మంగళవారం మేయర్ వసీం క్యాంపు కార్యాలయంలో నోబుల్ హెల్పింగ్ హ్యాండ్స్ వారు అందజేసిన 99 వేల రూపాయలను మున్నా నగర్‌కు చెందిన షేక్ మామ జిగినికి, కుటుంబ సభ్యులకు అందజేశ్వారు. మున్నా నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ దాదాపీర్ తన కూతురు షేక్ మామా జిగినికి ఫ్యాన్కో అనిమీయాతో బాధపడుతుండడంతో రూ.20 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్ తెలిపారు. ఆర్డిటి ద్వారా ఇప్పటికే ఐదు లక్షలు, ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షలు వైద్యానికి అయ్యే ఖర్చులు ఇచ్చారు. ఇంకా అవసరమైన వైద్య ఖర్చులకు దాతలు ముందుకు వచ్చి సహ్హాయం అందజేయడం చాలా సంతోషమన్నారు. ఆటో తోలుకుంటున్న దాదాపీర్ కుటుంబం గడవడమే కష్టంగా ఉందని తన కూతురికి వైద్యం చేయించడం చాలా ఇబ్బందిగా ఉందని నోబుల్ హెల్పింగ్ హ్యాండ్స్‌లను సంప్రది ంచడంతో వారికి తోచిన సహాయం అందజేశారు. ఇంకా దాతలు ఎవరైనా సహాయం చేయాలనుకుంటే దాదాపీర్ ఫోన్ నెంబర్ 990870 8236కు సంప్రదిం చాలని వారు వేడుకున్నారు.

# నైతిక విలువల గల వ్యక్తి మాజీ ముఖ్య మంత్రి ఉమెన్ చాందీ

**- ఉమెన్ చాందీ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు**


ఉమెన్ చాందీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 18,ప్రభాతవార్త: జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెండు నిమిషములు మౌనం పాటిస్తూ నివాళులర్పించడం జరిగి ంది. ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షులు డాక్టర్ శైలజనాథ్ మాట్లాడుతూ భారదేశ రాజకీయనాయకుల్లో నైతిక విలువలు గల ఏకైక వ్యక్తి,ప్రజా నాయకుడు కేరళ మాజీ ముఖ్య మంత్రి ఉమెన్ చాందీ అని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని,వారి ఆత్మకు శాంతి ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరడమైనది.ఉమెన్ చాందీ కేరళ రాష్ట్రంలో 2004 నుండి 2006 వరకు,తిరిగి 2011 నుంచి 2016 వరకు ముఖ్య మంత్రిగా పనిచేశార న్నారు.2018వ సంవత్సరంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కూడా ఎంపికయి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారు.ప్రస్తుతం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఉన్నారని చెప్పారు.నాలుగు దశాబ్దాలుగా రాజకీయాలలో ఉన్న ఉమెన్ చాందీ 12 సార్లు ఎమ్మెల్యేగా గెలచి ఆ రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించా రన్నారు. ఆయనకు ఆయన కుటుంబానికి తన ప్రాగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో అనంత పురం జిల్లా డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి,రాష్ట్ర మైనార్టీ అధ్య క్షులు దాదాగాంశీ,జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, రాష్ట్ర పీసిసి అధికార ప్రతినిధి శివశంకర్ యాదవ్,జిల్లా ఓబిసి అ ధ్యక్షులు రామ్ చరణ్ యా దవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల పక్రుద్దీన్, జిల్లా నాయకులు ఎం.ఎం.డి. ఇమామ్, గార్లదిన్నె మండల కన్వీనర్ ఓబిరెడ్డి,నగర మైనార్టీ అధ్య క్షులు శర్మస్ వలి,ఎన్.ఎస్. యూ.ఐ నగర అధ్యక్షులు నిశాంత్‌రెడ్డి, జాఫర్ తదితర నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు సంతాప సభలో పాల్గొని ఉమెన్ చాందీకి ఘన నివాళులర్పించడం జరిగింది.

# జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పరిష్కారంలో శ్రీసత్యసాయి జిల్లాకు ప్రథమ స్థానం


హాజరైన వివిధ శాఖల అధికారులు

**( మొదటి పేజీ తరువాయి )** ఆయన మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో క్రింద జిల్లాకు సంబంధించి 2,578 గ్రీవెన్స్‌లు రాగా, 2,280 గ్రీవెన్స్‌లు పరిష్కరించి 88% గ్రీవెన్స్‌లో పరిష్కరించడంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గ్రీవెన్స్‌లను మరింత ఎక్కువ నాణ్యతగా పరిష్కరించాలని, ప్రజల సంతృప్తి మరింత పెరిగేలా పురోగతి చూపించాలన్నారు.గ్రీవెన్స్‌లు రిజెక్ట్ కాకుండా ప్రత్యేక దృష్టితో పరిశీలించాలని, అత్యున్నతస్థాయికి తీసుకెళ్ళిన తన సమస్య పరిష్కారం కాలేదని దరఖాస్తు దారుడు భావించరాదన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా గ్రామాల్లోను, హౌస్ హోల్డ్ స్థాయిలో ఈ కార్యక్రమాల అమలుతీరు ఎలా ఉందనేది పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులు ఫీడ్‌బ్యాక్ ఎలా ఉందో ఖచ్చితంగా తెలుసుకోవాలన్నారు. జగనన్న సురక్ష సంతృప్తికర స్థాయిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయా? లేదా? అనేది పరిశీలనచేయడం జరుగుతోందని, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఈ సర్వేలో పూర్తిగా పాల్గొనేల చూడాల న్నారు. క్షే త్రస్థాయిలో సీజన్‌కు అనుగుణంగా సమస్యలు వస్తుంటాయని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల పరిధిలో సర్వేనిఉప యోగించుకొని శాఖపరమైన యాక్టివిటీలను చేపట్టాలని, అందులో అంశాల ను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వేలో మన దృష్టికి వచ్చిన వివిధ సర్వీసుల పరిష్కారానికి కృషి చేయాలని, టెక్నాలజీ వల్ల చాలా విషయాలు వేగంగా జరుగుతున్నాయని, ఈ విషయాలపై ప్రజలకు క్యాంపె యిన్ మోడ్‌లో అవగాహన కల్పించాలన్నారు. దీనితో పాటు మరింత వినూ త్నంగా ఏం చేయవచ్చో ఆలోచించాలని, గ్రామసభలు పూర్తి కావస్తు న్నం దున సమాచారాన్ని పూర్తిగా ఆయా శాఖల పనితీరు మెకరు గుపరుచు కునేందుకు వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఇంటిని సర్వే చేసి సమాచా రన్ని సేకరిస్తున్నామని, వచ్చే యేడాది పాటు ఏం చేయాలి?ఏ శాఖ పరిధిలో ఎలాంటి యాక్టివిటిలుచేపట్టవచ్చు, ఏ ప్రాంతంలో ఎలాంటి ప్రత్యేక అవసరాలు ఉన్నాయి? గ్రామాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొం దించుకునేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధమైతే వచ్చే 5 నుండి 10 సంవత్సరాల వరకు అది ఉపయోగపడుతుందని, శ్రీ సత్యసాయి జిఆల్ల కొత్తగా ఏర్పడిందని, ఎక్కడ ఏ అవసరం ఉంది అనేది ఇంటింటికి వతిరిగినప్పుడు తెలుస్తుందని, ఆ ప్రాంతం హౌస్‌హోల్డ్ అవసరాలు ఏంటి అనేది తెలుసు కుంటే మంచి పరిపాలన అందించవచ్చున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం, గ్రీవెన్స్‌ల అర్జీలు బియాండ్ ఎస్ఎల్ ఎలోకి వెళ్ళికుండా గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్ర మానికి సంబంధించి అన్ని సచివాలయాల పరిధిలో షెడ్యూలింగ్ పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలో 3.08 టోకెట్లు రైజ్ చేసి 90 శాతంపైగా సర్వీస్ రిక్వెస్ట్ క్రింద నమోదుచేయడం జరిగిందన్నారు. సర్వీస్ రిక్వెస్ట్‌లను నాణ్యతగా, గడువులోపు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మంగళవారం 36 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 70 శాతంకుపైగా జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహజంచడం జరిగిందన్నారు. మిగిలిన సచివాలయాల్లో కూడా పక్కాగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, డ్వామా పిడి రామాంజినేయులు, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ మోసెస్, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, డిఎఫ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి లక్ష్మీకుమారి, ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి, సివిల్ సప్లై డిఎం అశ్వర్థనారాయణ నాయక్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రడెడ్డి, డిసిఓ కృష్ణా నాయక్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, జిల్లా వాటర్ సప్లై ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, పశుసం వర్ధక శాఖ జెడా శుభదాస్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, వివిద శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడమే జగనన్న లక్ష్యం

**- ఎమ్మెల్మే మాలగుండ్ల శంకర నారాయణ**


వికలాంగునితో యోగక్షేమాలు తెలుసు కుంటున్న ఎమ్మెల్యే

గోరంట్ల,జూలై,18,ప్రభాతవార్త: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యంమని ఎమ్మెల్యే శంకర నారాయణ పేర్కొన్నారు. మంగళవారం పాలసముద్రం గ్రామంలో సర్పంచ్ గంగప్ప, ఎంపీపీ ప్రమీల మూర్తి సోమలపల్లి రాము,షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ ఫక్రోద్దిన్ సచివాలయ కన్వీనర్ గోవిం దరెడ్డి,శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ అధ్యఓతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సం దరబంగా స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికి పూల మాలలతో సత్కరించి, శాలువాలతో సన్మానించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్య మంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పారదర్శకంగా ఆమలు చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామిలలో 99 శాతం పైగా నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామిలను సైతం అమలు చేస్తూ పేదలపై చిత్తశుద్ధిని నిరూ పించుకున్నారు .ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పరంగా లబ్ది చేకూరాలన్నదే ముఖ్య మంత్రి ఆశయమని,ఇలాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిని చేసుకోవాల్సిన అవసరం మనపై ఉందని, అందుకే వచ్చే సార్వత్రిక ఎన్ని కల్లో జగనన్నను ఆశీర్వదించి వైసీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పి టిసి పాలే జయరాం నాయక్,అగ్రి అడ్వైజర్ కమిటి చైర్మన్ పోతుల రామ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి, (సమర), పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, సర్పంచ్ సరోజ నాగే నాయక్,నార్శింపల్లి శివారెడ్డి,బుల్లెట్ బాబు, పాటూరి లక్ష్మిరెడ్డి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,వైసీపీ నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.